క్లుప్తంగా

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పెంపు

మిర్యాలగూడ : ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో 2022– 23 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 13వరకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు వేములపల్లి మండలం రావులపెంట ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మంగళ, సహాయ కోఆర్డినేటర్ నల్లమేకల వెంకయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు, చదువుకోవాలని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9951190467 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర

మిర్యాలగూడ అర్బన్ : అవంతీపురంలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో అవంతీపురం నుంచి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర చేయనున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవంతీపురం జంగాల కాలనీలో సమస్యలతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పాద యాత్రకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గౌసియా బేగంకు నివాళి

కొండమల్లేపల్లి : మండల కేంద్రానికి చెందిన లైన్‌మన్ సుభాని భార్య గౌసియా బేగం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాధవవరెడ్డి, ముక్కమల వెంకటయ్యగౌడ్, ఎంఏ. సిరాజ్‌ఖాన్ తదితరులున్నారు.

విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి

త్రిపురారం : దివంగత నేత నోముల నర్సింహయ్య 67వ జయంతి సందర్భంగా నాగర్జున సాగర్‌లో ఉదయం 10 గంటలకు నోముల నర్సింహయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు , మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో సాగర్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

డిండి : మండల కేంద్రానికి చెందిన వావిల్ల చిన్నమ్మ అనే మహిళ రైతుకు చెందిన గేదె ప్రమాదవశాత్తు ఆదివారం విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. వ్యవసాయ పొలంలో గేదెను మేపుతుండగా ఈ ఘటన జరిగినట్లు మహిళా రైతు పేర్కొంది. గేదె విలువ రూ. లక్షా 50వేలు ఉంటుందని ఆమె తెలిపారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

దేవరకొండ : ఈనెల 7న సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌ను నల్లగొండలోని ప్రతీక్ మెమోరియల్ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జస్వంత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి త్వరలో జరుగనున్న రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికై నట్లు పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని అభినందించిన వారిలో హెచ్‌ఎం గోవర్ధన్, ఉపాధ్యాయులు బక్కయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ భాను నాయక్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై చర్చకు సిద్ధం

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం గ్రామాభివృద్ధిపై చర్చకు సిద్ధమని గ్రామ సర్పంచ్ దుగ్యాల వెంకన్న అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా ఎన్నికై న అనంతరం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చొరవతో కొత్త కాలనీలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, మిషన్ భగీరథ నీటి ట్యాంకు, తాగునీరు, విద్యుత్ స్తంబాలు, డ్రెయినేజీ కాల్వలు నిర్మించినట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనం కోసమే కొందరు, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు మరికొందరు కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : ఫిబ్రవరి 23నుంచి 26వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 19వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పరంగి రాము, ఎంఏ.సమీఖాద్రి పిలుపునిచ్చారు. ఆదివారం మహాసభల కరపత్రాలను ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ షఫీ, చెన్నబోయిన నర్సమ్మ, ఎండీ.జలీల్, అజీజ్, సంతోష్, ఉదయ్, వినయ్ పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు

- నిరుపయోగంగా కమ్యూనిటీ భవనాలు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా సముదాయాలు
- పెండింగ్‌లో పదిశాతం పనులు
- త్వరగా ప్రారంభించాలని కోరుతున్న పట్టణవాసులు



మిర్యాలగూడలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం



మిర్యాలగూడలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో నిర్మిస్తున్న మినీ రవీంద్రభారతి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమ్యూనిటీ భవనాలు నిర్మించారు. కానీ నేటి వరకు ఆభవనాలను ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఈ భవనాలకు 2019జూలై 12న టీయూఎఫ్‌ఐడీసీ పథకం కింద ఈ నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రతిష్టాత్మకంగా సంత్ సేవాలాల్ భవనం, మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనాలు ఏడాది క్రితమే పూర్తి కాగా ఈ భవనాలకు ప్రధానంగా ప్రహరి గోడతో పాటు చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉండటంతో పూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయి. అయితే ఈ భవనాలు ప్రారంభోత్సవాలు కాకపోవడంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయి. ఈ విషయంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ భవనాలను ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు కోరుతున్నారు.

పూర్తికాని పనులు

పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ భవనాలకు టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద ఒక్కో భవనానికి కోటి రూపాయల చొప్పున కేటాయించారు. ఈ భవనాలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనాన్ని పంచాయితీరాజ్ శాఖ నిర్మించగా సంత్ సేవాలాల్ భవనం, మహాత్మా జ్యోతిరావ్‌పూలే భవనాలను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణాలను పూర్తి చేశారు. కాని మిగిలిన పనులను పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంతో ఈ భవనాలు నిరుపయోగంగా మారి పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. 2019లో వేసిన శిలాఫలకాల వద్ద కూడా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ భవన సముదాయాలకు అందుబాటులోకి తీసుకరావాలని కోరుతున్నారు. అదే విధంగా రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టిన మినీ రవీంద్రభారతి పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి.

త్వరలోనే పనులు పూర్తి చేస్తాం



పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ భవన సముదాయాలకు మరి కొంత పని పెండింగ్‌లో ఉన్నందున ప్రారంభించలేకపోయాం. త్వరలో ఈ పనులను పూర్తి చేసి ప్రారంభించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తాం. ఆయా భవనాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాం.

– రవీందర్‌సాగర్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

గ్రామాల అభివృద్ధికి కృషి



దామరచర్లలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషిచేస్తానని ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా, నునావత్‌తండా, తెట్టికుంట గ్రామాల్లో రూ.60లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపనతోపాటు మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీల్లో రూ.2.60కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి పాటుపడ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందిని, జడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిహార్ తరహాలో కులగణన చేపట్టాలి

మిర్యాలగూడ అర్బన్ : బిహార్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమన మాట్లాడుతూ.. ఈ నెల 21నుంచి బీహార్ రాష్ట్రంలో కుల గణన చేపడుతున్నారని, ఆ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని కులగణన చేపట్టడం వల్లన బడ్జెట్‌లో నిధులు కేటాయించడం సులభమవుతుందన్నారు. కుల గణన చేపట్టకపోవడంతో 56శాతం ఉన్న బీసీలకు ఆయా రాజకీయ పార్టీలు కేవలం 17శాతం సీట్లు మత్రమే కేటాయిస్తున్నారన్నారు. కోటిమంది మహిళా బీసీ ఓటర్లు ఉన్నారని కాని శాసనమండలిలో గాని శాసనసభలో గాని ఒక్క బీసీమహిళ ప్రాతినిధ్యం లేకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు.

ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ టౌన్ : పద్మశాలీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులు సాధించుకోగలుగుతామని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బికార్ మల్లేశ్ సామాజిక కార్యకర్త డాక్టర్ రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పద్మశాలీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారని, తమ హక్కులను సాధించుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టిరింగ్ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ బావండ్ల పాండు, పట్టణ సంఘం అధ్యక్షుడు నామిని సోమయ్య, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం, అచ్చయ్య, శ్రీను, నర్సింహ్మ, బిక్షం, శ్రీనివాస్, ఈశ్వర్, రమేష్, కుమారస్వామి, భాస్కర్, వెంకటేశం, ప్రసాద్, రామలింగం, చిలుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాన్‌టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



త్రిపురారం : మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

త్రిపురారం : కేజీబీవీలో నాన్ టీచింగ్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు సాగర్, సునీత అన్నారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్ పోస్టర్‌ను బాబుసాయి పేటలోని కస్తూరీబా గాంధీ పాఠశాలలోని నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేజీబీవీలో నాన్ టీచింగ్ వర్కర్స్‌ను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 18 సంవత్సరాల నుంచి చాలిచాలని జీతంతో పని చేస్తున్న వర్కర్స్‌కు కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ,హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉమ, జానకమ్మ, లలిత, రాజమ్మ, సునీత, రాధ, స్వప్న, నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు సాగర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మహా సభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించేందుకు అసోసియేషన్ ముందుంటదన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లు లక్ష్మి, అశ్విని, అంజమ్మ, మంగమ్మ, వెంకటమ్మ, అలివేలు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్‌కు పరామర్శ



మంగ్యానాయక్‌ను పరామర్శిస్తున్న వివిధ పార్టీల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : రోడ్డు ప్రమాదానికి గురై ఇంటికే పరిమితమైన మిర్యాలగూడ మున్సిపాలిటీ మొట్ట మొదటి మాజీ చెర్మన్, గిరిజన నేత, టీడీపీ నాయకుడు ధీరావత్ మంగ్యానాయక్‌ను ఆదివారం ఆత్మీయ బృంధం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండలంలోని హత్యాతండాకు వెళ్లి పరామర్శించారు. అనంతరం మంగ్యానాయక్ ఆరోగ్య పరిస్థితిని మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ రవికుమార్‌తో పాటు పలువురు నాయకులు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టీఆర్‌ఎస్ నాయకులు జోన్నలగడ్డ రంగారెడ్డి, చెన్నబోయిన సైదులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, బీజేపీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, వేములపల్లి సింగిల్ విండో చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ జడ రాములు, జప్తీవీరప్పగూడెం, గూడురు ఎంపీటీసీలు రత్నకుమారీచలపతిరావు, కట్టబోయిన వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కట్టేబోయిన రామలింగయ్య, మాజీ ఎంపీటీసీ మంచ్యానాయక్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రామాంజిరెడ్డి, వెంకన్న, లింగానాయక్, వెంకటయ్య పాల్గొన్నారు.

'దళిత వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నాం'

త్రిపురారం : తెలంగాణలో బీజేపీ అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పలు రాష్ట్రల్లో బీజేపీ అనుబంధ సంఘాలైన ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్‌లు దళిత వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అదే సంస్కృతీని తెలంగాణలో చేపట్టాలని చూస్తుందని, ప్రభుత్వం ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్రిపురారం మండల మాల మహనాడు అధ్యక్షుడు కోడిరెక్క నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూనె చెన్నాలు, శివనేని ఎలక్షన్ రావు, నిరుడు పద్మాకర్, కొల్లి రాము, పరిక సైదులు, మండల వెంకట్, కొల్లి రవి, కలుముల వెంకన్న, పల్ల నరసింహ, నూనే సైదయ్య, మీసాల కోటయ్య, అంగరాజే కోటేష్, కోల వెంకన్న, నూనె రాములు పాల్గొన్నారు.

ఉప్పల పద్మకు వెంకట సుబ్బు స్మారక పురస్కారం



పద్మను సన్మానిస్తున్న సాహితీ వేత్తలు

మిర్యాలగూడ టౌన్: హైదరాబాద్‌లో అమ్మమ్మ వెంకటసుబ్బు జ్ఞాపకార్థంగా సెంట్రల్ యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ రిటైర్డ్ అయిన అల్లాడి ఉమా శ్రీధర్ వెంకట సుబ్బు పురస్కారం ప్రతి సంవత్సరంగానే ఈ సంవత్సరంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఉప్పల పద్మ ఉప్పల పద్మకు సన్మానాన్ని ఉమా శ్రీధర్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమెకు 15 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారని పద్మ తెలిపింది. సాహితి రంగంలో సామాజిక చైతన్యాన్ని కాంక్షిస్తూ తనదైన ప్రత్యేకతతో కవిత్వం, విమర్శలు, కథలు తదితర ప్రక్రియలతో విశిష్టతకు కృషి చేయడమే కాకుండా తాను పని చేస్తున్న పాఠశాలలో విద్యార్థులను కూడా పయనింప చేస్తున్న వ్యక్తి ఉప్పుల పద్మ అని ప్రముఖ సాహితి వేత్త , తెలుగు యూనివర్సటీ విశిష్ట పురస్కార అవార్డు గ్రహిత డాక్టర్ ముందిగంటి సుజాతరెడ్డి పేర్కొన్నారు. మానవత్వాన్ని ఆకాంక్షిస్తూ సంస్కరణల దిశగా భావితరాలను తిర్చిదిద్దుతున్న పద్మ సాహితి సేవలు ప్రత్యేకమైనవని కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత స్త్రీవాద రచయిత్రి ఓల్గా తెలిపారని అన్నారు. ఉప్పల పద్మను అభినందించిన వారిలో సాహితి వెత్తలు సునితారాణి, జుపాక సుభద్ర, శిలాలోలిత, బండారు విజయ, అక్కినేని కుటుంబారావు, నరసింహ్మయ్య, విజయలక్ష్మి, గురునాధలు పద్మను సన్మానించిన వారిలో ఉన్నారు

భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. డిండి మండల పరిధిలోని వీరబోయినపల్లి కెనాల్ కింద ముంపుకు గురైన 32మంది భూ నిర్వాసితులకు ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ముంపునకు గురైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు, తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని డిండి, నక్కలగండి ప్రాజెక్టులు పూర్తయితే దేవరకొండ నియోజకవర్గం సస్యశామలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్థన్‌రావు, తహసీల్దార్ ప్రశాంత్, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, శిరందాసు కృష్ణయ్య, తూం నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాసరావు, పేర్వాల జంగారెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలిండియా సమతా సైనిక్‌దళ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ క్యాంప్ కార్యాలయంలో సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులను తెలియజేస్తూ వారిని నిరంతరం చైతన్య పరుస్తున్న సభ్యులను ఆయన అభినందించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, శ్రీను, వెంకటయ్య, గంజి శ్రీను, గోదర్ధన్, గోపాల్, లక్ష్మినారి, తదితరులున్నారు.

బడుగుల అభ్యున్నతికి నర్సింహయ్య కృషి



హాలియాలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్



శిబిరాల వద్ద క్యూలైన్లో నిలుచున్న రోగులు

హాలియా : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ఎంతో కృషి చేశారని, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నోముల నర్సింహయ్య జయంతి వేడుకల సందర్భంగా నోముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే భగత్ ప్రారంభించి మాట్లాడారు. ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరైన వైద్యం అందక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామాల్లో ఇలాంటి వైద్యశిబిరాలు నిర్వహించడం వల్ల రోగులకు కొంత మేర ఖర్చుత తగ్గుతుందన్నారు. నోముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి న ఉచిత మెగా హెల్త్ క్యాంపులో హైదరాబాద్, నల్లగొండకు చెందిన వివిధ ఆస్పత్రుల వైద్యులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 1500మంది రోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాక్టర్లు రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంపత్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, పెద్దవూర జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, నాగయ్య, నరేందర్, నిడమనూరు, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాస్‌బుక్‌లు ఇచ్చేందుకు అనుమతి



సమావేశంలో మాట్లాడుతున్న బాలాజీనాయక్

అడవిదేవులపల్లి : మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పార్ట్ బీలో ఉన్న ప్రభుత్వ భూములకు పాస్ పుస్తకాలను ఇచ్చేందుకు అనుమతించిందని, ఈసందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలు పార్ట్ బీ పుస్తకాలు అందకపోవడంతో రైతులకు రైతు బంధుతో పాటు రైతు భీమా అందకపోవడంతో ఆ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసెకెళ్లడంతో ఈ మేరకు స్పందించిన కేసీఆర్ పట్టాపాస్ బుక్‌లు ఇవ్వాలని, ఉల్సాయిపాలెం గ్రామంలోని సర్వే నంబరు 145లో ఫారెస్ట్, ప్రభుత్వ భూముల మధ్య 1651 ఎకరాలకు సంబంధించిన భూసమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు మండలం నుంచి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కురాకుల మంగమ్మ, సర్పంచ్ కొత్త మల్రెడ్డి, ఎంపీటీసీ బాలు, ఉప సర్పంచ్ కొండలు, గంగుల వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దేవరకొండ : చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన గోరెటి నరేష్ దంపతుల కుమార్తె బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ఇప్పటికే తల్లిదండ్రులు రూ.4లక్షల మేర ఖర్చు చేశారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం హైదరాబాద్‌లో కుటుంబసభ్యులకు రూ.13వేలు తమ వంతుగా ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ చిన్నారి వైద్యానికి దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి, పవన్, యశ్వంత్, వేణు పాల్గొన్నారు.

రాములు విగ్రహావిష్కరణ

చింతపల్లి : గొడుకొండ్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బాదేపల్లి నిరంజన్ తండ్రి బాదేపల్లి రాములు ప్రథమ వర్థంతి సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం బాదేపల్లి రాములు విగ్రహాన్ని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్యానాయక్, జెడ్పీటీసీ ప్రవీణ, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



రాములు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలను చైతన్యపర్చడంలో యువత ముందుండాలి



మాట్లాడుతున్న కర్ణ బ్రహ్మానందరెడ్డి

నాగార్జునసాగర్ : గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో యువత ముందుండాలని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కర్ణబ్రహ్మానందరెడ్డి అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువకేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని యూత్ హాస్టల్‌లో మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దురాలవాట్లు, దురాచారాలకు దూరంగా ఉండి సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంతో ప్రతి ఒక్కరూ తమ వంత పాత్ర పోషించాలన్నారు. ఆర్‌పీలుగా వచ్చిన విష్ణు, అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ మహిళా సాధికారిత సాధించినప్పుడే భారత దేశానికి నిజమైన గౌరవం దక్కుతుందన్నారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ఎదుగుతున్నప్పటికీ వారి జనాభా తగ్గడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ అధికారి ప్రవీణ్ సింగ్, యూత్ హాస్టల్ కేర్‌టేకర్ దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొండానాయక్, రమ్య, నూతన, దేవందర్ పాల్గొన్నారు.

విద్యతోనే దేశం అభివృద్ధి



మాట్లాడుతున్న పల్‌రెడ్డి శాంతిపాల్‌రెడ్డి

హాలియా : దేశంలో విద్య అభివృద్ధి చెందినప్పుడే పలు రంగాల్లో దేశాభివృద్ధి జరుగుతుందని పల్‌రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకురాలు పల్‌రెడ్డి శాంతిపాల్‌రెడ్డి అన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో టైం స్కూల్‌లో నిర్వహించిన నియోజకవర్గంలోని హాలియా, తిరుమలగిరి, పెద్దవూర, నిడమనూరు మండలాల అభ్యాసికుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధి కోసం పలు మండలాల్లో బోధకులను ఏర్పాటు చేసి పేద పిల్లల కోసం రాత్రి బడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి పల్‌రెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, ప్రొఫెసర్ యాదగిరిరెడ్డి, డైరెక్టర్ నరసింహారెడ్డి, వివిధ మండలాల కోఆర్డినేటర్లు రమేష్‌రెడ్డి, అంజయ్య, రిజ్వాన్ బాబా, శేఖర్ పాల్గొన్నారు.

రైళ్లు నిలపాలని ఆందోళన



ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మిదుగా వెళ్లే అన్ని రైళ్లు నిలపాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా సాధన సమితి నాయకులు మురళియాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడ మీదుగా వెళ్లే చెన్నై విశాఖ, రైపల్లే, నర్సాపూర్ రైళ్లు మిర్యాలగూడలో నిలపడంలేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు

అనారోగ్యంతో వ్యవసాయ శాస్త్రవేత్త మృతి

మిర్యాలగూడ: కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న దామరచర్ల మండలం కల్లెపల్లికి చెందిన డాక్టర్ మాలోతు హనుమాన్‌నాయక్ (48) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన గత కొంతకాలంగా మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. హనుమాన్‌నాయక్ అంత్యక్రియలను ఆదివారం కల్లెపల్లిలో నిర్వహించారు. హనుమాన్‌నాయక్ మృతదేహానికి డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, సర్పంచ్ జనార్ధన్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రసాద్‌నాయక్, సేవా, పాచ్యానాయక్ తదితరులు నివాళులర్పించారు.